# చరిత్రలో రైతాంగ ప్రాధాన్యత


రచన:

ఆచార్య రంగా

అనువాదం:

విజయరాజకుమార్



కిసాన్ హోం, చేబ్రోలు.

4—5—54

[0—4—0]

# చరిత్రలో రైతాంగ ప్రాధాన్యత

ప్రపంచ దేశాలలో రైతులు తమ రైతుస్వామ్య రక్షణ కొరకు, రాజ్యాంగధికారంకొరకు అనేక పోరాటాలు చేశారు. కొన్ని దేశాలలో విజయాన్ని సాధించారు. కాని, రైతులు విప్లవ విద్రోహులని యిప్పటికే కమ్యూనిస్టుల మూలగ్రంథాలు ఘోషిస్తున్నాయి. కమ్యూనిస్టు సిద్ధాంతం నేతిబీరకాయ వంటిదని ప్రపంచచరిత్ర ఋజువుచేస్తోంది. రైతాంగాభివృద్ధికి అడ్డుగా నిలచిన వీరిసిద్ధాంతానికి అపజయం తప్పదని, సర్వ శ్రామికులనుకూడ గట్టుకొని ప్రపంచ రైతాంగం ముందుకు సాగగలదని చరిత్ర పుటల దృష్టాంతరాలతో ఆచార్యరంగా రచించిన విప్లవ రైతాంగం (Revolutiynarypeasants) అనే గ్రంథంయొక్క ఉపోద్ఘాతమే ఈ చిన్న పుస్తకం. (సం॰)

ప్రపంచములోని అనేకప్రాంతాల రైతాంగంవిశ్వాసం, ధైర్య - సాహసాలతో కూడుకున్న నవశక్తితో, ఉత్తేజితులౌతున్నారు. పురాతన కాలంనుంచీ వారిని బంధించి బాధిస్తున్న మధ్యయుగ భూస్వామ్య సైనికతత్వానికిగానీ, లేక ధనికవాద దోపిడికి అనువయిన నూతన మార్గాలకు కానీ ఇక ఒక క్షణం కూడా వారు కట్టుబడి వుండే స్థితిలో లేరు. వారు ధనికవాదానికి, మధ్యయుగ భూస్వామ్య సైనిక నిరంకుశత్వానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగే తిరుగుబాటు పోరాటంలో వున్నారు. పాశ్చాత్య డెమొక్రాట్ల కమ్యూనిస్టుల

అంచనాలకు భిన్నంగా తమంతట తాము మధ్యయుగ భూస్వామ్య సైనిక నిరంకుశత్వాన్నుంచి బైట పడలేక, మరోవైపు ధనిక వాద దోపిడికి మాత్రం తాత్కాలికంగా దాసోహమన వలసి వచ్చినా, ఆధునిక ప్రపంచ రాజకీయ ఎత్తుగడలలో ఒకటైన "శ్రామిక నియంతృత్వాని"కి ధనికవాద అడకత్తెరలో నుంచి తప్పించుకునే దానికి-అను కున్నంత గ్రుడ్డిగా, సులభంగా దాసోహమనే స్థితిలో లేరు.

నవీన రైతాంగం తమ స్వంతమని చెప్పుకోదగిన ఒక చక్కని విధానాన్ని కలిగివున్నారు. వారు యిదివరకు కోల్పోయిన వాటిని, ఆధునిక నవ రాజ్యాంగాన్ని-అదుపులో పెట్టుకో గల్గిన, సుసంఘటిత శక్తిని ఈ నవసమాజం ద్వారా తిరిగి సంపాదించుకోవాలని కుతూహల పడుతున్నారు. రైతురాజుల్ని గురించిన, రైతు రాజ్యాల్ని గురించిన విషయాల్ని వారు ఆలోచించటమే లేదు. పురాతన రోజుల్లోని "గ్రామ ప్రజాతంత్ర పరిపాలన" విలసిల్లిన వారి పూర్వీకుల మహోన్నత దశను ఇప్పటికీ తల్చుకుని తన్మయులౌతున్నారు. అయితే ఆ గత వ్యవస్థను పునరుద్ధరించటానికి కానీ, లేక ఆ వ్యవస్థకు చేరు కోవటానికి కానీ దుస్సాధ్యమని వారికి తెలుసు.

ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యమయినంత విస్తృతమేరకు ప్రజాస్వామిక సహజస్వరూపాన్ని అందుకోవాలని కుతూహల పడుతున్నారు. నియంతృత్వ ధోరణిలో నసండి, లేక ప్రజాస్వామిక ముసుగుతో నసండి కేవలం రైతురాజ్యమే స్థాపించు కోవాలనే అత్యాసతో కూడిన భావాలు తప్పుడివనీ, బుద్ధి

మాంద్యతా పూరితములనీ వారికి తెల్సు. ఏకవర్గ నియం
తృత్వం స్థాపించబడాలనే పంథా తదితర శ్రామికవర్గాలకు తీరని
నష్టదాయకమనే పాఠాన్ని సోవియట్ రష్యానుంచి నేర్చు
కున్నారు. అంతేకాదు ...... ఇతర శ్రామిక వర్గాలన్నింటిని
అణగద్రొక్కి, వారందరిని తమ వర్గంతో సమ్మిళితంచేసే ఆలో
చన అసంభవమైనదే కాక, ఆయావర్గాలు తమ తమ న్యాయ
మైన బాధ్యతల్ని, అధికారాల్ని సంయుక్తంగా స్వీకరించ
కుండా, నిరోధించే ఆ విధానంలో సమస్త శ్రామిక ప్రజానీకా
నికి సంబంధించిన అభివృద్ధిని నిరోధించే దుష్టశక్తి ఒకటుంది.
కాబట్టి, రైతులు, కూలీలు, కళాకారులు, బుద్ధిజీవులు, వృత్తి
జీవులు మొదలయిన వారంతా ప్రజాస్వామ్య భాగస్వాములు
కావటానికి ఎంతో అభ్యుదయకరమైన ప్రజాస్వామిక రాజకీయ
పంథాని వారు అమలులో పెట్టుకోవలసివుంది. అదే మహాత్మా
గాంధీ, పండిత నెహ్రూలచే కనిపెట్టబడి, రైతు కాంగ్రెస్,
యువజన కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెసులచేత ఆమోదించ
బడిన విధానం. మన భారతదేశ ప్రజాస్వామిక లక్షణమైన
"కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యం". ఆగ్నేయ ఐరోపా జాతు
ల్లోని, కమ్యూనిస్టులు, వారి సంచలనాన్ని, "జాతీయ సంఘట
నలు" అని ఆ యా ఉద్యమాల్ని గురించి చెప్పుకుంటున్నా,
బలీయమైన అనేక రైతు ఉద్యమాలు అలాంటి ప్రజాస్వామిక
భాగస్వామ్యాన్ని గుర్తించేట్లుగా ప్రబోధించి చూపెట్టేసయ్.
అయితే, ప్రపంచమందంతటా కూడా వర్గాభిమానం, రాజకీయ
చైతన్యత కలిగిన రైతాంగం "కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యా
నికి" సంబంధించిన ప్రజాస్వామిక ఆశయంతో నిలబడాలంటే

రాజకీయంగా వున్న ఏ సమైక్యతా విధాన నిర్ణయంలో నైనా వారి స్వంత సమర్థమయిన నాయకత్వాన్ని నిలబెట్టుకోవాలి. బుద్ధిజీవులు, ఉద్యోగులు ఒకవైపున, సర్వశక్తివంతమైన కమ్యూనిస్టుల కార్మిక నియంతృత్వం వేరొకవైపున, బాల్కను రైతాంగాన్ని ముక్కలు ముక్కలుగా పంచుకోగా, వారి ఐక్యత నశించిపోతున్న దురదృష్టాన్ని ఎర్రప్రభుత్వంచే నడుపబడిన చైనా రైతాంగం, కార్మిక నియంతృత్వ పంథాలోనికి జారిపోయిన దురదృష్టాన్ని, తొలగించటం వలన పైన చెప్పిన ఆశయం జయప్రదమై తీరుతుంది.

అయితే, ప్రస్తుత రైతాంగం పరస్పర విరుద్ధమయిన రెండు శక్తులకు కట్టుబడిపోయింది. అవే కాపిటలిజం, సోషలిజం. "ప్రపంచ మార్కెట్లు" అనే సాధనాలద్వారా, వారి మీద ధనిక ఆయుధాలయిన యంత్రాలు, క్రొత్తగా తెచ్చి పెట్టిన వత్తిడి ఫలితంగా, వుధృతంతో ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ఆర్థికమాంద్యం, మొట్టమొదట వారి కనువిప్పుకు హేతువయింది. ఆ తదుపరి నవీన ఆర్థిక విషయాల లోతుపాతుల్ని ఆలోచించేట్లుగానే కాక, తమ కాళ్ళమీద తాము నిలబడి, తమనితాము రక్షించుకునే భావ ఆవశ్యకతను గుర్తించేటట్లుగా కూడ చేసింది. ఇక రైతులలో వున్న కొద్దోగొప్పో, తాము ఇతరులికంటె తక్కువ కాకూడదనే భావాన్ని తమ హక్కుని గురించి వున్న అభిప్రాయాన్ని, తమ తమ దేశ పరిపాలనలో సముచిత పాత్రని గ్రహించే శక్తిని రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకొనే బలీయమైన ఆవశ్యకతని సోవియటిజం పటాపంచలు చేసింది. అయినప్పటికీ కార్మికులు ఉద్యోగులు

బుద్ధిజీవులు ఆధునిక రాజ్యాలలో సమాజంలో ఆర్థిక రాజకీయ అధికార భాగస్వామ్యాన్ని సాధించుకునే నిమిత్తం వారి వారి వర్గసంస్థల్ని అభివృద్ధి చేసుకునేటంతగా వుద్భృత పంథాని, మన రైతులు వెతకలేక పోతున్నారు. తమ వృద్యమమందు ఆసక్తి కలిగిన రైతులు ఈ సందర్భంగా ఆధునిక ప్రపంచ రాజకీయాలలో సముచితపాత్రని గ్రహించలేని బలహీనకారణా లేమిటో గ్రహించటం తమ విద్యుక్త ధర్మంగా భావించాలి.

మనం అభివృద్ధిదాయకమైన రైతాంగాన్ని, విజ్ఞానవం తంగా చేసే సంస్థలనీ, విద్యాలయాలనీ నిర్మాణం చేసుకోవాల్సి వుంది. వాటిద్వారా గ్రామీణ రైతాంగ విజ్ఞానుల్ని, బస్తీల ధోరణిలో పడకుండా కాపాడుకోగలం. అటువంటి విజ్ఞానుల శక్తిసామర్థ్యాలు కలిగిన ప్రజల దృష్టిని రైతులకు సేవచేసే టట్లుగా మళ్ళించుకోగలం. కేవలం గ్రామాలకు రైతులకు సేవచేసేటట్లుగా, వారిని తగినంతగా ప్రోత్సహించటం గానీ, ఉత్సాహ పరచటం గానీ కాకుండా, "కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య" ఆశయాన్ని సాధించుకునే సేవ నిమిత్తం గూడ, వారు ఉద్యుక్తులయ్యేటట్లు చేయాలి. అటువంటి ప్రజా కార్య క్రమం - సేవ అనేవి రైతాంగ గ్రామీణ సమూహం నుంచి, కొద్దిమంది రైతాంగ విజ్ఞానుల బృందంయొక్క దృష్టిని సుస్థిర పరచే ఉత్సాహాన్ని కల్పించేవిగా ఉండే ఒక భావానికి కట్టుబడి ఉంటాయి.

రైతాంగ ఆర్థిక విధానం విద్యావంతులకూ, ఆవేశ పూరితులయిన రైతాంగ యువజనులకూ, బుద్ధిజీవులకు, బస్తీ

లకు తీసిపోని సరైన అవకాశాల్ని కల్పించినట్లయితే, మహో న్నత సుస్థిర జాతీయతా నిర్మాణం అభివృద్ధిచెంది, తద్వారా అనేక మంది రైతాంగ యువకులకు, బస్తీల పుద్యోగాలకు తుల్యమైన అవకాశాలు కల్పించే జీత - బత్యాలు లభించ గలవు. ఈ విధంగా వారు, తద్వారా స్వవిషయాన్ని చూచు కోటమే కాకుండా, రైతాంగ కోర్కెలను సేవిస్తూ, వారి పురోభివృద్ధికి తోడ్పడ గలరు.

అటువంటి సహకార సంఘాలద్వారా రైతులు పొందే మరో లాభం ఏమంటే తమ స్వంత యువకులు, నాయకులు వారికున్న శక్తిసామర్థ్యాలని, చక్కగా కార్యనిర్వహణలో సంస్థరూపేణా అమలుజరుపుతూ, వ్యవసాయ వ్యవహారాలతో సన్నిహితంగా ముడిపెట్టబడిన వివిధ సహకార విధానాన్ని నిర్వహిస్తూ, అభివృద్ధి చేసుకొనే విస్తృత అవకాశాలన్నీ వారి నాయకత్వం ద్వారా లభిస్తయ్. వారావిధంగా రైతుల్ని ఈ సహకార సంఘాలద్వారా నడుపుతూ, వానిలోనికి సమీకరిస్తూ, వారు రైతులకు తద్వారా సహకారాన్ని ఇవ్వగలరు. వాటి కార్యక్రమాల్లోని జయాపజయాలు, వారు చేసే సేవా పరిమితిని బట్టి వుంటుంది. అటువంటి నాయకులు నిరంతరం రైతాంగ బృందానికి నమ్మకమైన వారుగా వుండగలరు. అమెరికా, యునైటెడ్‌స్టేట్స్‌లో, ఆస్ట్రేలియాలో, కెనడాలో, న్యూజిలాండ్‌లో రైతుల సహకార సంఘాలలోనికి స్థానిక రైతులనుంచి మంచి సమర్థమైన, అనుభవజ్ఞులయిన నాయకులు తయారై, రైతుల పురోభివృద్ధి కార్యక్రమం తమ కర్తవ్యంగా క్రమేణ భావించుకున్నారు. ఆఫ్రికా రాజ్యాలలో సహితం

కోకో, కాఫీ, టీ ఉత్పత్తిదార్ల కో ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీలు చక్కని నవీన నాయకత్వానికి దోహదం కల్పించాయి. ఇండియా, చైనా, జపాన్‌లలో కూడా అనేకమంది రైతులు సహకార సంఘాలద్వారా నాయకత్వానికి వున్న ప్రాథమిక అవకాశాల్ని చవిచూచారు. వాస్తవానికి, డేనిష్ రైతులు ఇటువంటి సహకార సంఘాల్ని అభివృద్ధి చేసుకొని, వాటిలో అనేకమంది తమ విజ్ఞానులకు ఉద్యోగాలు కల్పించుకొని, ఆవిధంగా విజ్ఞానులకీ, రైతాంగ బృందానికీ చక్కని సన్నిహితత్వాన్ని, భాగస్వామ్యాన్ని సాధించుకుని, ఆర్థిక రంగంలో సహితం సహకార ప్రజాతంత్ర పరిపాలననుమాత్రమే సాధించుకోవడమే గాకుండా, రాజకీయ జీవితంలో రైతాంగ మంత్రివర్గాన్ని కూడా నిర్మించుకో గల్గారు. యుద్ధాత్పూర్వ బాల్కను రాజ్యాల్లో స్థానిక రైతాంగ పార్టీలు సహకార సంఘాల ద్వారా సాధించుకున్న ఆర్థిక స్థోమతనీ రాజకీయ నాయకత్వాన్ని చూచి, ఆయా ప్రభుత్వాలు భయపడటం కూడా అందువలననే నని గుర్తించుకోవాలి.

సాధారణంగా వుద్యోగస్థుల. బుద్ధి జీవులు, పట్టణప్రజల హక్కులకోసం నిలబడే లిబరల్సు, రాడికల్సు డెమోక్రాట్ల మోసంలో రైతులు సులభంగా పడిపోవటం మనం చూస్తున్నాం. లేక బస్తీ కార్మికవర్గానికి, నవీన పారిశ్రామిక కేంద్రాల్లో వారి అనుయాయులుగా వుంటున్న సాంకేతిక నిపుణులకు యంత్రనిపుణులకు అండగా నిలబడిన కమ్యూనిస్టు సోషలిస్టుల మాటల గారడీలో సులభంగా పడిపోతున్నారు. ఈ ఉభయ

ముతాల రాజకీయ వాదులు కూడ మన రైతుల్ని సంఘటిత పరచేదానికి ఆశక్తి వున్నట్లుగా ప్రదర్శిస్తారు. వారిని ప్రజాస్వామిక హక్కుల సాధన పేరుతో విప్లవమార్గాల్లో నడిపిస్తారు. అయితేవారు చెప్పే ప్రజాస్వామ్యంలో వృత్తిజీవులు, బుద్ధిజీవులు కార్మికులు మంత్ర నిపుణులు తదితర బస్తీప్రజలు, అధికంగా నాయకత్వం కలిగివుండి, ఆ రాజకీయ సమ్మేళనాలలో తక్కువ భాగస్వాములుగా మాత్రమే రైతాంగం వుండే, జాగ్రత్త తీసుకుంటారు.

1946 లో ఒక సంవత్సరంపాటు రైతులపార్టీ మంత్రి వర్గాన్ని స్థాపించిన డెన్మార్కులో తప్ప అటువంటి తదితర రాజ్యాల్లో మంత్రివర్గాల్ని రైతులపార్టీలు అచ్చట మెజారిటీగా వున్నప్పటికి నిర్మాణం చేయలేక పోయిన కారణం ఏమిటి? యుద్ధానికి ముందురోజుల్లో రైతాంగ పార్టీలు ఎంతో బలంగా వున్న బాల్కను రాజ్యాల్లో ఏర్పడిన "నేషనల్ ఫ్రంట్" ప్రభుత్వాలు రైతాంగపార్టీల్ని చట్టవిరుద్ధంగా ప్రకటించినందు వలన అవి బలహీనపడినయ్,

ఒక విషయంమాత్రం స్పష్టంగా తేలుతుంది. కొంత మిత్రత్వం, కొంతమంది మిత్రులు కొరవడిన కారణాన నూతన రాజకీయాల సమ్మిశ్రితమైన పారిశ్రామిక ప్రపంచంలో ఒక విధంగా రైతులు వెనుక బడిపోతున్నారు. హెచ్చుగా దినదిన ప్రవర్థమానమవుతున్న వృత్తిజీవులు, బుద్ధిజీవులు, కళాకారులు, కార్మికులు మొదలయిన వారితో మైత్రిని మన రైతులు పెంపొందించుకునేట్లు చేయడం మన ధర్మం.

సాంఘిక-ఆర్థిక-రాజకీయ సంబంధ మయిన సరైన సంస్థల్ని, మన రైతులు అభివృద్ధి చేసుకోవలసి వుంది. వాటి ద్వారా తయారైన, రైతాంగ బాగునిమిత్తం, సద్భావంతో, దృష్టిని కార్యక్రమాన్ని కేంద్రీకరించిన, అసంఖ్యాకంగా పెరుగు తున్న రైతాంగ మేధావులు, తమ వృత్తిను నాయకత్వాన్ని అవకాశాలకొద్ది సక్రమంగా నిర్వహించేందుకు ప్రోత్సహించ బడటం చాలఅవసరం. ఈరోజు జరుగుతున్న దేమంటే, అనేక మంది చక్కగా చదువుకున్న రైతాంగ యువకులు బస్తీజీవి తాన్ని ప్రేమించి, పారిశ్రామిక వ్యాపారరంగాల్లో వుద్యోగాల్ని కోరుకుంటూ, వ్యవసాయాన్ని, గ్రామాల్ని వదలివేస్తున్నారు. ఎందుకంటే, వ్యాపార వుద్యోగ రంగాల్లో, చక్కగా నిర్వ హించబడే పెద్ద పెద్ద పారిశ్రామిక కేంద్రాల్లో, వారి నాయ కత్వ లక్షణాల్ని అమలు పెట్టేదానికి వున్న మంచి సావకాశా ల్ని, వ్యవసాయరంగం కల్పించలేక పోతుంది. జోరుగాసాగి పోతున్న ఈ పద్ధతి అరికట్టబడక పోతే మన గ్రామాలు, రైతాంగం అతి వేగంగా, ఎడారులలోని ఎండమావులుగా తయారైతే, మొత్తంమీద వారిలోని సాహసం - ఉత్సాహం, నాయకత్వ లక్షణాలు వట్టిపోవటమేకాక, గ్రామాలు అపుడు, అధోగతికి దిగజారుతయ్. వాస్తవానికి బస్తీలలోని. పారి శ్రామిక కేంద్రాలలోని నాయకులలో మేధావులలో, అధిక సంఖ్యాకులు గ్రామాలనుంచి, రైతాంగంనుంచి ఆ దశకు వచ్చినవారే. కానీ వారు, వారి మనస్సులో గ్రామీణ అవసరాల్ని మరుగుపర్చుకొని, అదే సందర్భములో పట్టణ క్షేమాల్ని కాంక్షిస్తున్నారు.

ఆధునిక రైతాంగ ప్రపంచానికి వున్న ఒక పెద్ద బలహీనత ఏమంటే, ఉద్యోగులు, కార్మికులు ఏవిధంగానైతే అమిత వేగంగా సమ్మె కార్యక్రమాన్ని సులభంగా నిర్వహిస్తారో, అటువంటి కార్యక్రమమే వారు తీసుకోనేటందుకు తమకున్న బలాన్ని సమీకరించుకో లేకపోవటమే. కార్మికులు, ఉద్యోగులు, బస్త్రీప్రజలు మొదలైన వర్గాలు సమ్మె అనే ఆయుధాన్ని ఉపయోగించినట్లుగా, రైతాంగం ఇప్పటికీ దాన్ని ఒక ఆయుధంగా స్వీకరించలేదు. ఆవిధంగా ఎందుకు జరిగిందంటే, రైతాంగపు సహకార సేవలు, ఆధునిక ధనిక విధానంలో కాక, సోవియెట్ నిరంకుశ విధానంలో మూలస్థానాన్ని సంపాదించుకోలేక పోయినవి. దానికి కారణం ఏమంటే, రైతాంగ క్షేమంద్రష్టా మూలస్థానాన్ని ఏవిధంగా పొందుకో గలరో తెలుసుకోలేక పోయారు.

అలా ఎందుకని ? ఎందుకంటే, లక్షలాది సమీకరించబడని చిన్న రైతులు, లేక చక్కని పద్ధతిలో ఉత్పత్తి సాధనాలని వినియోగించుకోలేని కొద్దివారిమీద, రైతాంగ ఆర్థిక విధానం ఆధారపడివుండిన ఫలితంగా, ఆధునిక ఆయుధమైన సమ్మెయొక్క ప్రయోజనాన్ని రైతులు ఉపయోగ పెట్టుకో లేకపోయారు. అయితే సహకార సంఘాలద్వారా ఎక్కడయితే, ఎప్పుడైతే రైతాంగ ఆర్థిక విధానం ద్విగుణీకృతంగా బలపర్చబడుతుందో అప్పుడు, అక్కడ రైతుల ఉత్పత్తి కృషి ఒక నూతన శక్తిగా, తద్వారా సహజమార్పును పొందుకో గలదు. సహకార సంఘాల రైతులు, ధనికవాదాని కొక

తలకొరివి వంటివారు. రైతాంగ సహకార సంఘాలు సమర్థమైన ప్రజాస్వామిక నాయకత్వం క్రింద మంచి ఆర్థిక బలాన్ని రైతులకు చేకూర్చగలవు. సాంఘిక సంబంధమైన వ్యాపారస్థుల, బస్తీ ప్రజల అభిరుచులకు, అనుగుణ్యంగా నున్న వత్తిడిని అవి నిలువరించగలవు. నిజం చెప్పాలంటే నవీన ఆయుధమైన సమ్మెను చేపట్టే దానికి దోహద మివ్వగలవు. రైతాంగ సహకార సంఘాలు మాత్రమే ప్రస్తుత ప్రభుత్వాలు అనుసరిస్తున్న పరోక్ష, లేక ప్రత్యక్ష పద్ధతులలో నిర్బంధంగా కాని, లేక మధ్యవర్తిత్వంతోగాని, లేక సుస్థిరంగాని ధరల ప్రమాణంతో గాని, వ్యవసాయోత్పత్తుల్ని స్వీకరించటాన్ని నిలుపు చేయగలవు. పంటల ప్రణాళికా యుక్తమైన శక్తిని నిలబెట్టుకోనేదానికి ఆధునిక రైతాంగం, వెనుకటి సమగ్ర స్వతంత్ర ప్రతిపత్తి పునరుద్ధరించే దానికి అవి మాత్రమే తోడ్పడ గలవు, ఉత్పత్తిలో ఏదయిన ఒకటిగాని, లేక అన్నింటినిగాని ఒక సంవత్సరానికిగాని, లేక ఎక్కువ సంవత్సరాలవరకు గాని, ఒకే ప్రదేశంలోగాని, లేక అన్ని ప్రదేశాల్లో గాని అవి మాత్రమే నిలుపగలవు భూమినిదున్నే సమాజములోని అన్ని మతాలకు, వర్గాలకు సమాన పరిహారస్థాయిని అవి మాత్రమే కల్పించగలవు. అయినపుడు, ప్రతి రయితాంగ విజ్ఞాన, కార్యకర్త సహకార సంఘాల ద్వారా బలాన్ని ఇనుమడింపజేసే విషయములో తిండిగింజలు. జనపనార, నూనెగింజలు మొదలయిన ఉత్పత్తుల సంబంధంగా సమ్మెలను నడపటం అనేది తన విధ్యుక్త ధర్మంగా పెట్టుకోవాలి.

పరిస్థితులు ఇలా వుంటే, అనేకమంది రైతులు తమ కున్న చిన్న చిన్న భూ ఖండాలలో, అంతులేని బాధ్యతగా అష్ట కష్టాలు పడుతూ సతమతమవుతున్నారు. తమ జీవితాన్ని తీర్చి దిద్ద గల్గిన పరిసరాల్ని అవగాహన చేసుకొని, నూతన పరిస్థితులకు అనుగుణ్యాంగా తాము విషయాల్ని అన్వయించు కొనేదానికి పై విషయం ఆటంకంగా వుంది. వారు నష్ట దాయకమైన ఒడుదుడుకుల ప్రకృతికి బానిసలు. అంతే కాదు, దురదృష్టకరమైన ఋతుమార్పులముందు నేరస్థులు కూడాను. కాబట్టి ఈ పరిస్థితుల్లో వారి బాధలకు అంతు లేదు. వారికి సాంస్కృతిక ప్రదర్శనల చూచి ఆనందించే అవకాశాలుగాని లేక తగినంత విశ్రాంతి తీసుకొనే అవకాశాలుగాని వుండవు. ఆ కారణాన అనేకమంది రైతులు రాజకీయాలలో చైతన్య యుతమైన పాత్ర తీసికొనేదానికి అసమర్థులుగా వున్నారు. అదేమాదిరిగా అధికారంలో సముచితభాగస్వామ్యం పొందుకో లేకున్నారు. వ్యవసాయ సహకార సంఘాలు రైతుల్ని ప్రకృతి దాం దొడుకులనుంచి, పంటల నష్టాలనుంచి, ఋతుకష్టాల నుంచి తప్పించే చక్కని సాధనాలేకాక, వారికి అవి పై విష యాలలో హామీ నివ్వగలవు. ప్రకృతివలన, కాలమువలన, వారికి కలుగుతున్న నష్టాలకష్టాలనుంచి సహకారసంఘాలు, సహకార భీమాలు ఇవ్వటంవలన వారి దైనందిన దుఖఃంనుంచి అవి విముక్తి బర్పగలవు.

ధనవంతులు, పారిశ్రామికులు, పారిశ్రామిక కూలీలు పొందే సౌకర్యాలకు తుల్యమైన విధంగా వ్యక్తిగతమైన బాధ

ల్నుంచి, బరువునుంచి రైతాంగాన్ని తప్పించి, స్వేచ్ఛను ప్రసాదించ గలిగినవి సహకార సంఘాలు మాత్రమే: ఈనాటి దుఃఖ పూరిత అవినీతికి హేతువైనదాని నిర్మూలనమే సామాన్య రైతు జీవితంముందు తాండవించే, ప్రత్యక్ష భవిష్యత్తు. అదే మన రైతాంగం మానసిక స్వేచ్ఛ పొందేందుకు, రైతాంగ ఆర్థిక విధానంవైపు దృష్టిని ప్రసరింప జేసేందుకు, నిరంతర కష్టాలనుంచి విముక్తి పొందేందుకు గల ప్రప్రథమ అవకాశం. ఇటువంటి స్వేచ్ఛకు హామీ వ్యవసాయ సహకార సంఘాల ద్వారా లభించగలదు. రైతాంగం తద్వారా రైతాంగ దైనందిన భయదుఃఖాలనుంచి విముక్తి పొందగలదు. అంతే కాక రైతాంగ ఆర్థిక విధానంద్వారా అతిసమర్థమైన చక్కని పాత్రను తమ రాజకీయ జీవితమందుకూడా సాధించుకోవడమే కాకుండా, ఆవిధంగా, దేశ రాజకీయ ఆర్థిక జీవిత రంగాలలో బలాన్ని, రాజ్యాంగ నైపుణ్యతను పొందుకోగలరు. అయినప్పుడు ఎవరయితే "రైతుకూలీ ప్రజారాజ్య" ఆశయాని నమ్మి ఆ అవశ్యకతను గుర్తిస్తున్నారో వారు అభ్యుదయకరమైన వ్యవసాయ సహకార విధానార్థం అత్యంత ఉత్సాహకరంగా, పనిచేయాలి. యదార్థానికి అన్ని రంగాలలోనూ వ్యవసాయ సహకారత్వాన్ని సాధించుకోపటమనేది ఆధునిక రైతాంగం చేతుల్లో వుండగలిగిన ఒక పెద్ద వజ్రాయుధం. అది రాజకీయ ఆర్థిక సంస్థల్లో, రాజ్యాంగాధికారంలో తమ సమగ్ర సంపూర్ణ పాలు పంచుకొనే నిమిత్తం ఎంతో సహాయకరంగా ఉంటుంది.

రైతులు, ఉద్యోగస్తులు, బుద్ధిజీవులు, తదితరులమధ్య శరవేగంగా చక్కని నిరంతర భాగస్వామ్యతను కలిగించేదానికి

అప్రమత్తతతో, వర్గతత్వం కలిగిన రైతులు, రైతాంగంలోని తదితరులు ప్రయత్నించాలి. దీనికి తోడుగా, డెన్మార్కులో తదితర స్కాండినేవియా రాజ్యాలలో మాదిరి రైతాంగ యువకులకు వ్యవసాయ సంబంధమైన తర్ఫీదు నివ్వటం, వయోజన విద్యావకాశాలు కల్పించటం, అలాగే డేనిష్ పద్ధతులపైన వ్యవసాయ ఉన్నత పాఠశాలలు, వైజ్ఞానిక పాఠశాలలు స్థాపింపబడటం జరగాలి.

ఇవన్నీకూడా రైతాంగ యువకుల్ని విద్యా విషయంగానున్నూ, రాజకీయ ప్రవర్తనాభివృద్ధికిన్నీ, మరో అడుగు ముందుకు వేసేదానికిన్నీ దోహదం కల్పిస్తయ్. మరో అడుగు నిమ్మబ్రోలులోని "భారత రైతాంగ విద్యాలయం" వంటి విద్యాలయాలు ఖాయంగా నూటికినూరుపాళ్లు రైతాంగ రాజకీయాలతో, దేశమంతటా రాజకీయ పరిజ్ఞానికి నిండుగా అవకాశం కల్పిస్తయ్. అందులో రైతుల్ని దృష్టిలో పెట్టుకొని, వారి ప్రజాస్వామిక లక్ష్యమైన రైతుకూలీ ప్రజారాజ్య ఆశయంతో ఆర్థిక, రాజకీయ మనుగడలో సమానత్వాన్ని, తదితర శ్రామిక వర్గాలతో సమానంగా పొందుకొనే దానికి, అభ్యుదయకరమైన బాహ్యతత్వం కలిగిన, తమ రైతాంగ తరగతిని గురించి నమ్మకంతో, ఆధునిక ప్రపంచ ఆర్థిక రాజకీయ సిద్ధాంతాలకు సంబంధించిన పాఠాలు నేర్పబడుతయ్.

క్రమ శిక్షణారహితంగా, చక్కని సమీకరణ లేకుండా, బాధ్యత లేనట్లుగా ప్రజా తిరుగుబాట్లను నడిపే రోజులు, ఏనాడో గతించిపోయినయ్. గతంలో జరిగినట్లుగానే

ప్రస్తుతం కూడ, ముఖ్యంగా రైతాంగం, తమ విప్లవానికి నాందిగా భారత దేశంలో కూడ, కొన్ని భాగాలలో ప్రయత్నాలు చేయటం జరిగింది. ఉదాహరణకు : 1947 సంవత్సరం జనవరిలో బొంబాయి రాష్ట్రంలోని "భిల్లుల" తిరుగుబాట్ల విఫలత ప్రస్తుతానికి వాటి నిస్సహాయత—అటువంటి పద్ధతుల నుండి, రైతాంగం ఆధారపడకుండా, దూరంగా వుండేట్లు అవి చక్కని హెచ్చరికలు. నిర్లక్ష్యంగా ఇళ్ళను, వస్తు సామగ్రిని, గిడ్డంగుల్ని, భూస్వాములకూ, ధనికులకూ, సంబంధించినవనే మిషతో, తగుల బెట్టటమనేది; వారిలో కొద్ది మందిని చంపటమనేది; సరి కొద్దిమంది కానిస్టేబుళ్లు తగులబెట్టట మనేది; గతంలో జరిగిన [illegible]. అయినప్పటికీ, ప్రస్తుత రైతాంగానికి ఉన్నటువంటి సమస్యల్లో కొన్నిటిలో కొన్నింటినైనా, అది పరిష్కరించ లేకపోవటం గమనార్హం. ధనిక సామ్రాజ్య వాదాలు, ప్రపంచ వ్యాప్తంగా బ్రహ్మాండమైన సమస్యలు సృష్టించిపెట్టాయి. అటువంటి వాటిని చెదురు మదురుగా ఎక్కడికక్కడ, విడివిడిగా స్థానికంగా ఎదుర్కోకుండా, దేశైకంగా, వీలైతే ప్రపంచవ్యాప్తంగా, విప్లవ కార్యక్రమంతో, సుసంఘటిత – సుశిక్షితమైన పద్ధతులలో రైతుల విశ్వాసాన్ని చూరగొన్నటువంటి ఆయా దేశాలలోని రైతుసంఘాలద్వారా ఎదుర్కోవలసి వుంటుంది. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మనల్ని ఎదుర్కొంటున్నటువంటి ధరలు వ్యాపారాలు మార్పిడి మొదలైన వాటికి సంబంధించిన క్లిష్టతర సమస్యల్ని ప్రతిఘటించేదానికి రైతాంగం సుసంఘటిత మాటకు ఇదే మంచి సమయం. కాబట్టి అటువంటి సమస్యల్ని కల్పించిన పద్ధతుల్ని

ధైర్యంగా ఢీకొనగలిగిన ఒక క్రొత్త రకపు నాయకత్వాన్ని రైతాంగం వాంఛిస్తుంది. అలా వాంఛించబడిన నాయకత్వాన్ని, మన రైతాంగం సహకార సంఘాల్ని అభివృద్ధి చేసుకున్నట్లయితే వానిలో తమ యువకులకు పని కల్పించినట్లయితే మొత్తం మీద నూతన పారిశ్రామిక – ఆర్థిక వ్యాపార సంబంధమయిన సాంకేతిక విషయాలకు చెందిన విజ్ఞానాన్ని వ్యవసాయ సహకార సంఘాలు సముపార్జించుకునేట్లుగా చేస్తే లభిస్తుంది.

రైతులు, ప్రపంచస్థాయిలో తమలక్ష్యమైన కూలిరైతు ప్రజారాజ్య ఆశయాన్ని అభివృద్ధిచేసుకుంటూ ఏమాత్రం సంఘటితపడినా కనీసం ప్రపంచంలోని కార్మిక పార్టీలస్థాయికి సమానంగా అన్ని దేశాలలోని రైతాంగ రాజకీయ పార్టీలు యుద్ధకాలంలో తమ రాజకీయశక్తిని, అమలులో పెట్టుకొనిన ఆగ్నేయ ఐరోపా దేశాలలోని రైతుల రాజకీయపార్టీలని సంఘాలని, సోవియట్ రష్యా అణగద్రొక్కే విషయంలోనూ నాశనంచేసే విషయంలోనూ జయప్రదం అయివుండేదేనా ? టర్కీలోనూ, అరేబియన్ రాజ్యాలలోనూ, ఈజిప్టు ఇరాన్ – ఆఫ్గనిస్థాన్‌లలోనూ, ఆగ్నేయ ఆసియా రాజ్యాలలోనూ, చైనాలోనూ, ఉన్నజాతీయ ఉద్యమాలు ఇప్పుడు చేసినట్లుగా రైతాంగం చేతుల్లోనికి రాజకీయ అధికారం పోకుండా ఆటంకపరచి ఉండేవారేనా ? ఈ కారణాన ప్రపంచ రైతాంగం తమ సంఘాల్ని తమ రాజకీయ పార్టీలని వర్గ మనస్తత్వాన్ని చురుకుగా పెంపొందించుకో వలసి నటువంటి అవసరం ఎంతైనా

వుంది. ఆ విధంగా ఆధునిక రైతు తన నిమిత్తం అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదార్ల ఫెడరేషన్‌ని పొందుకోపటమే కాకుండా చాల బలీయమైన అభివృద్ధి దాయకమైన ప్రపంచ ఆహార వ్యవసాయ సంఘాన్ని స్థాపించుకోగలిగాడు అనే నమ్మకంతో ఈ ఉపోద్ఘాత సంక్షిప్త పరిశీలన ముగిద్దాం. ఈ ప్రపంచ ఆహార వ్యవసాయసంఘం, అంతర్జాతీయ కూలిసంఘం ఏవిధంగానైతే కూలిప్రపంచంలో తనపాత్రని తీసుకుంటుందో అదే మాదిరిగా రైతుప్రపంచంలో తన పాత్రను నిర్వహిస్తుంది.

కార్మిక నియంతృత్వంతో గ్రుడ్డిగా స్నేహాన్ని వాంఛించే కమ్యూనిస్టుల కృత్రిమ మార్గాల ఆకర్షణలోనికి ఇక ఏమాత్రం మన రైతాంగ యువకులు పడిపోకుండా రైతుకూలి ప్రజా రాజ్య ఆశయంతో వున్న రైతు సమ్మేళనానికి రైతాంగం సహకార సంఘాలకు, విప్లవాత్మకంగా ముందుకు ఉరకలు పెడుతున్న రైతాంగ ఉద్యమానికి ఉత్సాహంతో మద్దతిస్తూ భాద్యత స్వీకరిస్తారని ఆశిద్దాం.

సెరిబియన్ రైతాంగ విజ్ఞాని అయిన "ప్రిబిచ్‌విచ్" బాధలు పడినట్లుగా, ఇక రైతాంగ ఉద్యమమందు అసక్తి కలిగిన ఉత్సాహపూరితులు, ఎన్నటికీ బాధలకు గురికావలసిన అవశ్యకత ఏమాత్రంలేదని నేను హామీయివ్వగలను. 1934లో మహాత్మగాంధీచే ప్రారంభోత్సవం జరుపబడిన భారత రైతాంగ విద్యాలయం దిన దినం "భారత రైతుకూలి విద్యాపీఠంగా" అనేక రాష్ట్రాల్లో "పారకళాశాలలు రైతాంగ విద్యాలయాలు" అనే శాఖోప శాఖలతో, ప్రవర్థమాన మాతుంది.

వీటిలో తర్ఫీదుపొందింది, యోగ్యతా పత్రాలివ్వబడిన వందలాది రైతులు పాశ్చాత్య తార్కిక వాస్తవవాదానికి భిన్నంగా అభ్యుదయకరమైన ప్రాచ్య రైతాంగ సామ్యవాద సిద్ధాంతాన్ని ప్రబోధం చేసుకుంటూ, భారత రైతాంగ హృదయాల్ని చూరగొంటున్నారు. అంతేకాదు కమ్యూనిస్టుల పోటీ రైతుసంఘాల రైతాంగవర్గాల్ని విచ్ఛిన్నం చేసేవారి కార్యక్రమాల్ని కమ్యూనిస్టుపార్టీ దౌర్భాగ్యమైన ఒడుదుడుకు విధానాన్ని తమ కాళ్ళమీద తాముగా నిలబడి, ఎదుర్కొనే స్తోమతనుకూడా వారు కలిగివున్నారు. జాతీయ సామ్రాజ్య వ్యతిరేక విప్లవంలో స్వతంత్రంగా నిర్మాణమైన పాత్రని తీసుకుని రైతాంగానికి సహాయం చేయటానికి కూడా వారు సిద్ధంగా వున్నారు. అన్ని వలసరాజ్యాలలోని రైతాంగ శ్రమజీవుల సంఘటిత సంస్థలోనికి రైతాంగాన్ని తీసుకునివచ్చి నడిపే శక్తిని వారు కలిగివున్నారు. అందుకని తమ ఉత్సాహాన్ని ఒకవైపున పాన్ ఆసియన్ కాన్ఫరెన్సులో. సన్నిహిత సంబంధాలు కలిగిన “వలసరాజ్య రంగుజాతుల స్వాతంత్ర్య సంఘటిత సంస్థని” నిర్మాణం చేసుకుని ప్రదర్శించుకున్నారు.

ఒక విధంగా చరిత్రకాలాలు వంశ పారంపర్య స్పర్థల నిమిత్తం, రాజ్యాల నిమిత్తం, యుద్ధ పిపాసకుల మధ్య జరిగిన సంఘర్షణల నిమిత్తం మత విజ్ఞానాన్ని వెచ్చించి ఒక సందర్భమునుంచి మరో సందర్భం వరకూ రైతులు, తదితర కష్టజీవులు తమ స్థానం సుస్థిరం చేసుకునే దానికి చేసిన ప్రయత్నాల్ని వారు బుద్ధి పూర్వకంగా వదలివేశారు. వారంతా

రాజరికానికో, లేక ప్రత్యేక విషయాలకో కట్టుబడటమేకాక, జాతుల్ని తీర్చి దిద్దించి సంఘంలోని ఉన్నత వర్గాలనో, లేక ఉద్యోగ వర్గాలనో ఏదో ఒక తప్పుడు అభిప్రాయానికి బద్ధులై పోయి, సమాజంలో తమ సహజ స్థానాన్ని సముపార్జించు కోవటానికి వివిధ దేశాలలోని రైతాంగ భావాలకు, భావ వినాదాలకు, ప్రయత్నాలకు, పోరాటాలకు, అనుగుణంగా, అరుదుగా, అసంతృప్తికరంగా తమ కలాన్ని ఆడించారు.

గ్రామప్రణాళికల స్వరూపాన్ని నిర్ణయించే విషయంలో నున్నా, గ్రామ పంచాయితీ విధానాన్ని తయారుచేసే విషయంలోనున్నా, సమాజానికి ఒక సమతను ప్రసాదించే విషయంలోనున్నా, సాంఘిక సంస్థ సృష్టింపచేసే విషయం లోనున్నా, ఇతర అసంఖ్యాక సామాజక కృషత్వాలలోని అనేక సందర్భాలలో, రైతులు వెనుక నిండైన పాత్రను స్వీకరించారు. గ్రామ ప్రభుత్వ ప్రజాతంత్రతకు పునాదులు వేసిన వారిలో, వారు ప్రప్రథములు. పట్టణాలలో విలసిల్లిన గ్రీసు రాజ్యాలలో ఏర్పడిన గ్రామ పరిపాలనా వ్యవస్థకు పునాదులు వేసిన నిర్మాతలు నిజంగా వారే! గిర్కులాంటి ఐరోపీయ రాజకీయవేత్తలు, భారతజాతీయ నిర్మాత మహాత్మాగాంధీ, ఎంతో గొప్పగా పొగిడిన సామాజిక ప్రజాతంత్రతకు "కేంద్రీకృత విశాలదృక్పథం" ఒక మహోన్నత ఆదర్శం, అనే భావాన్ని కలగించినదానికి కారణభూతులు వారే; ఈ కేంద్రీకృత విశాలత్వం, ప్రతిజాతి, ప్రతిరంగుజాతి ప్రజలలోని గృహపరిశ్రమని, కళని, వృత్తిని ఆధారాలుగా పెట్టుకుని

స్వతంత్ర సామాజిక భాగాలుగా ఏర్పడేట్లుగానే కాక, ప్రతి భాగమూ ఎన్నుకోబడిన నాయకులచే స్వపరిపాలన ఆధారంగా సాంఘిక, ఆర్థిక విషయాలలో స్వంత చట్టాలతో, తమ కులాన్ని, లేక పారిశ్రామిక మతాని లేక పంచాయితీని, ఆ యా సభ్యులు బాధ్యతలు, హక్కులు కలిగి పరిపాలించు కునేట్లుగా చొచ్చుకుపోయింది. ఈ పరిపాలనక్రింద గ్రామ ప్రజాతంత్ర పంచాయితీలో గృహ పారిశ్రామిక, లేక జాతి సంబంధమైన ప్రతిపత్తితో పంచాయితీ వ్యవహారాలు నడిచే విధంగా దోహదం కల్పించబడి తద్వారా సర్వాంగ సుందర మయిన సమాజ నిర్మాణం జరిగింది. ఈ ప్రజాస్వామ్యం కష్టతరమైందైనా, క్రమపరిపాలనతో వుండటం వలన ఆసియా, ఐరోపా ఉభయ ఖండాలలో ప్రస్తుత సమాజంయొక్క సాంఘిక వ్యవస్థ అటువంటి కేంద్రీకృత నిర్నిబంధ ప్రజా స్వామ్య సువిశాల రాజకీయ సిద్ధాంతాలని, భావాలని గుత్తగా పుచ్చు కుంది. అయినప్పటికీ మన చరిత్రకారులు ప్రపంచ రైతాంగ ప్రజల ఈ ఘనకార్యాలకు సంబంధించిన భావాల విషయంలో బహుస్వల్పంగా పోయారు.

వంశపారంపర్య ఆచారాలూ--అలవాట్లూ ప్రదర్శించిన చరిత్రకారులందరూ సాంఘిక ఆర్థిక రాజకీయ శక్తులకు సంబంధించిన రంగంలో ప్రజాస్వామిక రైతాంగంకంటే, రాజులు-మతాధికారులు గొప్పవారైనట్లుగా ఆయా కుటుంబాలకు - వ్యవస్థలకు సంబంధించిన గాథల గురించి విపరీతంగా చెప్పుకున్నారు. అలెగ్జాండర్, నెపోలియన్, మంచూలు, మొఘలులు మొదలైన యోధులు, వంశాలు సాధించిన కార్యక్రమాలకే ప్రాధా

స్వాతంత్ర్యమిచ్చినందువలన ప్రజలు సాధించుకున్న నూతన అభివృద్ధికర విషయాల్ని వారు మరుగు పరిచారు. దైవాంశ సంభూతులుగా భావించబడిన రాజులు–మతాధికారులు పరిపాలించే పద్ధతి ఏనాడో నిరాకరించబడి, అనేక జాతుల ప్రజలు రాజ దైవాంశ సంభూత పూరిత హక్కునుంచి బైటపడేదానికి, అసంఖ్యాక యుద్ధభూములలో కార్చిన రక్తధారలు, మనకు ప్రత్యక్షంగా కనుపిస్తున్నటికీ, రాజరిక–మతరిక విధానాల్ని పొగుడుకుని తృప్తిపడే ధోరణినుండి మన చరిత్రకారులు విముక్తి పొందలేక పోవటమే అసలు దౌర్భాగ్యం. అటువంటప్పుడు రైతులు కార్మికులు ప్రపంచ చరిత్రలో తీసుకున్న పాత్ర విషయంలో వారుచూపిన అలక్ష్యం క్షమింపరానిది.

మరోమారు రైతాంగం తమశక్తిని కోల్పోయి ఆఫ్రికన్ రిజర్వు ప్రాంతాలలో భారతదేశపు కొండలలో ప్రతిచోట బానిసత్వానికీ, దాసత్వానికి దాసోహమంటూ దినదినం పెరిగిపోతున్న ఆర్థిక వత్తిడికి లొంగిపోతే, రాజకీయ హక్కులు కోల్పోతే, సాంఘికంగా కృంగిపోతే, భూస్వామ్యం వారిమీద స్వారిచేస్తుంది. ప్రపంచంలోని విశాల భాగంలో వారి గ్రామ పంచాయితీల్లో సహితం తుదకు వారికున్న హక్కులు గుంజుకోబడినయ్. సమిష్టిగాగానీ, వ్యక్తిగతంగాగానీ, భూమిమీద వారికున్న హక్కు తొలగించ బడింది. సామాజిక జీవితాన్ని క్రమబద్ధంగా నడుపుకునేదానికి వారి కున్న హక్కు భగ్నపర్చబడింది. ఎన్నో సంవత్సరాలనుంచి అనుభవిస్తున్న అసలు పంచాయితీ ప్రజాస్వామ్యాన్ని ఇండియాలోనూ, చైనాలోనూ మాత్రమే

వారు నిలుపుకో గలగటమే కాక, గ్రామీణ ప్రజల సాంఘిక పౌరహక్కుల్ని నాశనం చేసే బలవత్తరమైన భూస్వామిక విధానానికి పోటీగా నిల్చారు.

అయితే రాజకీయ నిస్తబ్ధతనుంచి మతసంబంధంగా అనుభవించిన మూంఢ్యతనుంచి బైటపడి, జాతీయంగా రాజకీయ ఆందోళనను తిరిగి ఉజ్వలంగా ప్రారంభించుకునే దానికి రైతాంగ జనాలకు చాలకాలం పట్టింది. కొందరు పలుకుబడి గలిగిన పెద్దమనుష్యులు ప్రొటెస్టాంటు మతం తీసుకోవటం బైబిల్‌ను తర్జుమా చేయుటం- ఈ రెండువిషయాలు జాతీయంగా తిరుగబడే దానికి లేక సమ్మెచేసేదానికి వారికి హక్కున్నట్లుగా కండ్లు తెరపించి గుర్తింపజేసినయ్. రాజకీయ అధికృత ఐరోపాలోని రయితాంగం పొందేదానికి బలీయమైన జాతీయ వ్యాప్తమైన పోరాటం విజయవంతమయ్యే అవకాశాలు లేవు. ఎందుకంటే భూస్వామ్య సైనిక రాజ్యంలో ఊపిరి సలుపకుకుండా వారి పోరాటం అణచబడింది.

కాబట్టి ఐరోపాలోని రయితాంగపు రాజకీయ ఆవేశాలకు రష్యా పారిశ్రామిక కూలి విజయం, రెక్కలిచ్చేంత వరకూ చేతులు ముడుచుకుని కూర్చోవాల్సి వచ్చింది. ఇక హిందూదేశంలో అతి దీర్ఘకాలంగా ప్రజాస్వామ్య పద్ధతులతో సమస్తృప్త పంచాయితీ విధానానికి దైవాంశ సంభూత రాజరిక పరిపాలనా అధికృతా పతనానికి ధన్యవాదాలు. పదకొండు పన్నెండు శతాబ్దాల నుంచి ఆంధ్ర రైతు వంశాలు దక్షిణ భారతదేశంలో ఆరువందల సంవత్సరాలపాటు అధికృత సంపా

దించి పెత్తనం చెలాయించాయి. మొఘులులు, మహారాష్ట్రులు, బ్రిటిషువారు తుదకు వారిని జయించి తిరిగి వారిని గ్రామాలకు, పొలాలకు పోయేట్లు చేయగలగటం గమనార్హం. ఉత్తర భారతదేశంలో కూడా వివిధ రాష్ట్రాలలో వివిధ సందర్భాలలో జరిగిన తిరుగుబాట్లలో అనేక రైతాంగ తరగతులు కొంతకాలం వరకు ఆధిక్యతను పొందుకున్నయ్.

చరిత్రాత్మకమైన ఆ యా కాలాలలో రైతుకూలీ తదితర శ్రామిక జీవులకు సంబంధించిన సాంఘిక ఆర్థిక స్వేచ్ఛా సమత్వం, రాజకీయ శాస్త్రజ్ఞులు కరువైపోయారు. ఫ్రెంచి విప్లవవాదులు, వారికి ప్రక్కనె వున్న సంకుచిత వాదులు, అభివృద్ధి చెందుతూవున్న యాంత్రిక ధనికుల నిమిత్తం సేవ చేశారేకానీ, విశాల ప్రజానీకాన్ని ఉత్సాహ పరచి చైతన్యవంతులుగా చేయలేకపోయారు. మార్క్సిజం ప్రారంభమైనప్పటినుంచి మాత్రమే ఆధునిక సమాజంలో శ్రామికజీవుల రాజకీయ ఆధిక్యత తిరిగి పొందేందుకు అనుగుణంగా ఖచ్చితమైన, క్రమబద్ధమైన ప్రయత్నం చేయటం జరిగింది. దురదృష్టవశాత్తు పారిశ్రామిక కూలీలు మాత్రమే విప్లవకారులనీ, ఆవర్గం మాత్రమే అవృభిద్ధికాముకమైందనీ, తదితర రైతులు కళాకారులు, ఉద్యోగస్థులు, చిన్న వ్యాపారస్థులు విప్లవ వ్యతిరేక పాత్రని తీసుకుంటారని మార్క్సు ఒకప్పుడు అభిప్రాయానికి వచ్చాడు. అందుకని యిరోపా సోషలిస్టులు, కమ్యూనిస్టులు, పారిశ్రామిక కూలీలుకాని ఇతర ప్రజలకు సంబంధించిన విషయాలలో తమ ధర్మాల్ని విస్మరించారు. అంతే

కాకుండా రయితాంగ ఆర్థిక సాంఘిక రాజకీయ సంస్థల ఉద్యమాల అభివృద్ధిని అరికట్టి హతమార్చే తప్పుడుపంథానుకూడా స్వీకరించారు. యూరోపియన్ సోషలిజపు రయితాంగ వ్యతిరేక బంధాలలో ప్రపంచ రయితాంగం కోసరమేమో నన్నట్లు బంధీకృతం కాకుండా, అదృష్టవశాత్తు అభివృద్ధి నిరోధక తత్వంలో పడకుండా స్వేచ్ఛగా నున్న భారత రైతాంగం; అమిత బలవత్తరమైన జాతీయ కాంగ్రెస్-దాని నాయకుడైన మహాత్మా గాంధీచేత మేల్కొల్పబడి, పురికొల్పబడి రాజకీయ కార్యక్రమాలలోకి ప్రవేశించింది.

మరోమారు ప్రపంచరైతాగం ఆధునిక సమాజంలోని వివిధ భాగాలలో తమ అధికార భాగాన్ని పునరుద్ధరించు కునేందుకు, పొందేందుకు కావలసిన సాధన సంపత్తిని గురించి ఆలోచించ ప్రారంభించారు. రష్యా అనుభవంలో వారికి కావలసిన పాఠాలన్నీ నేర్పింది. వారు ఒక క్షణం కూడా ఇతరుల పెత్తనాన్ని వాంచించటం లేదు. కాస్తోకూస్తో స్నేహంగా వుంటున్న పారిశ్రామిక కూలీవర్గం చేతకానీ, ఉదార స్వభావంకలిగిన మధ్యతరగతి చేతకానీ వారు పరిపాలించ బడేదానికి యిష్టపడటంలేదు. పోనీ తమ నియంతృత్వాన్ని ఇతరులమీద రుద్దాలని ప్రయత్నిస్తున్నారా? అదీ లేదు. పారిశ్రామిక కూలీలతో, కళాకారులతో, ఉద్యోగస్థులతో పాటుగా అధికార భాగస్వామ్యాన్ని - ప్రజాస్వామ్య పద్ధతులద్వారా పొందాలని కాంక్షిస్తున్నారు. రైతుకూలీ ప్రజారాజ్య ఆశయమే ఒక విప్లవం. ఆ ఆశయ లక్ష్యంగా

జాతీయ రాజకీయ నాయకత్వ అవశ్యకత కొరకు ఆ సత్యాన్ని మన రైతాంగం గుర్తించేట్లుగా చేయాలి.

రైతాంగం అనుకోనిగానీ, అనుకోకుండాగానీ తాము పొగొట్టుకున్న రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సామాజిక ప్రజాస్వామ్యాన్ని పొందేదానికి ఏవిధంగా హక్కుల్ని వ్యక్తీకరించే వివిధ విప్లవ పంథాల్ని త్రొక్కారో, తుట్టతుదకు ఏవిధంగా ప్రపంచ రైతాంగం విప్లవ పోరాటాలకు సంబంధించిన సిద్ధాంతాల్ని - ఎత్తుగడల్ని అభివృద్ధి పరచుకున్నారో, అభిన్నాభిన్నంగావున్న వివిధ సంఘట నన్నింటినీ ఇప్పుడు ఒకచోటపర్చి కూర్చేపని ప్రారంభిద్దాం.

ప్రస్తుత రైతాంగం కార్మికవర్గం తదితర శ్రమజీవులు ప్రపంచమందంతటా ఎవరంతట వారే స్థిరపడేదానికి ఏ ప్రయత్నాలు చేస్తున్నారో ఆ సంబంధంగా మన పెద్దలు నడిపిన విప్లవాలకూ, పోరాటాలకు అనుబంధించిన భోగట్టాను గురించి పరిశీలిద్దాం. ఆలా పరిశీలించటంద్వారా వారు ఏమార్పుతో విశ్వాసాన్ని నిలబెట్టుకుని ధైర్యాన్ని ద్విగుణీకృతం చేసుకున్నారో అది తెలుసుకున్నందువలన మనకెంతో ఉపయోగకరంగా వుండగలదు. కొన్ని రైతాంగ పోరాటాలకు సంబంధించిన భోగట్టా చరిత్రలో బహు స్వల్పంగా వర్ణించబడినందున మనం ప్రస్తుతానికి యధావిధిగా సూక్ష్మంగానే గ్రహిస్తూ విపులంగా చదివి పరిశీలించే మరో సదవకాశం కోసరం నిరీక్షిద్దాం. గత మహోజ్వల సంఘటనలలో ఒకటైన "ఇంగ్లండును వణికిం

చిన ఏడురోజుల" వంటి రచనలను చదివినందువలన, సామాన్య ప్రజానీకంలోనుంచి, తమను అన్యాయ అక్రమాలలోనుంచి ముంచెత్తుతున్న సమస్యల్ని - ఎదుర్కొనే ధైర్య సాహసాలు కలిగిన రైతాంగ వీరులలో మంచి నమ్మకమైన గొప్ప నాయకులు తమతమ ఆశయాల్ని భావాల్ని, సిద్ధాంతాల్ని, ఆవేశాల్ని అభిప్రాయాల్ని ఏవిధంగా సాధించుకున్నారో, ఆ వివరాల్ని తెలుసుకోవటం అవసరం. ఐరోపా దేశాలలోని కమ్యూనిష్టు సోషలిస్టుల రైతాంగ వ్యతిరేక భావాలకు సంబంధించిన దుష్ప్రచారాన్ని అరికట్టేందుకు రైతాంగం తమస్థాయిలో - హోదాలో విప్లవకారులని నిరూపించేందుకు వాటికి మద్దతుగా వుండే ప్రపంచ రైతాంగ పోరాటాలకు - విప్లవాలకు సంబంధించిన అసమాన్యమైన ఈ పవిత్ర భావాన్ని మనం ఆధునిక రైతులలోవున్న ఆశయాలకు - అభిప్రాయాలకు అవసరపడే స్వరూప స్థిరీకరణ యిస్తున్నాం.

అనేకమంది సమర్థులైన చరిత్రకారులు ప్రారిశ్రామిక కూలీ విప్లవాలని గురించి, పోరాటాల్ని గురించి విశదంగా వివరించినందువల్ల మార్క్సు-ఎంగెల్సు-లెనిన్ లాంటి మేధావులు తద్వారా ఉత్సాహభరితులై చాల పాఠాలు నేర్చుకున్నారు. కానీ ప్రిబిచ్ విచ్ చెప్పినట్లుగా "రైతాంగానికి వారి చరిత్రకారుడు లేడు." రైతాంగ దురదృష్టం ఇలా వుంటే పాశ్చాత్య సోషలిష్టులలో ఎవరూ కూడా రైతాంగాన్ని బంధించేదానికి దట్టంగా చుట్టుముట్టిన సామ్యవాద పొగమంచును గానీ, వారిమీద దట్టంగా వ్యాపించిన పారిశ్రామిక దుమ

ప్రాపకాన్ని గానీ, తొలగించటం అవసరమని భావించలేక పోయారు. వారు ప్రపంచంలోని వివిధ రైతాంగ బృందాలు ఉద్యమించిన విప్లవ కార్యక్రమాన్ని కనీసం చక్కగా తెలియ చెప్పవలసిన ఆవస్యకతని మరుగు పర్చటమేకాక, రయితాంగంలో అంతులేకుండా గుప్తంగా దాగివున్న విప్లవ అవకాశాల్ని సహితం మధ్య పెట్టారు. ఇంకొక వైపున " మతాధికారులు – ఉన్నత కుటుంబ సభ్యులు, మతాధికారుల కోసరం, 19–వ శతాబ్దం వరకూ చరిత్రను వ్రాసుకుంటూవుంటే, ఇక రైతాంగానికి చరిత్రలో తా వెక్కడుంటుంది." (లివింగ్‌స్టన్ పే. 200).

ఒక విధంగా విప్లవ పోరాటాల్ని గురించి సమగ్రాధారాలతో సంపూర్ణ భోగట్టాను సేకరించటంకూడా కష్టంతో కూడిన పనే ! కానీ అవి మహాత్తరమైన, పునీతమైన, వీరోచిత కర్తవ్యాలకు చైతన్యాత్మక భావాలకు, అనుకోని విధంగా దోహదమైనయ్. అయితే మానవమన స్తత్వంలో దాగి తొంగి చూస్తున్న అనుకరణ నవీన ప్రపంచంలో ఆధునిక రైతాంగ యుగోదయానికి స్వాగత మిచ్చింది.

క్రీస్తు పూర్వం చాలకాలానికి ముందే చైనా భారత ప్రజానీకం తమహక్కుల్ని సజీవంగా నిలబెట్టుకున్నారనే విషయం మనం చరిత్రని చక్కగా చదివితే తెలుస్తుంది. బుద్ధ భగవాన్, కన్ఫ్యూషియస్, అశోకచక్రవర్తి మొదలైనవారు ఆర్థికన్యాయానికి, ప్రజాస్వామిక సంఘాలకు సంబంధించిన విష

యాలలో కష్టజీవుల అవసరాల్ని గుర్తించి ప్రత్యేక శ్రద్ధని కనపరిచారుకూడ. ఉదహారణకు కన్ఫ్యూషియస్ రైతాంగానికి అనుకూలంగా అసంఖ్యాకమైన సంస్కరణల్ని తెచ్చాడు. "ఆయన వస్తువుల ధరల్ని నిర్ణయించాడు. దేశ ఆదాయాన్ని వ్యాపార అభివృద్ధి నిమిత్తం వుపయోగించాడు. రాకపోకల సౌకర్యాలు అభివృద్ధి చేయబడ్డాయ్. రహదార్లు వంతెనలు బాగుపర్చబడినయ్..." ఉన్నత సైనిక పాలకుల దురహంకారం దగ్ధం చేయబడింది. అణచబడిన సామాన్య ప్రజానీకం విముక్తి పొందారు. చట్టదృష్టిలో మానవులంతా సమానంగా ప్రకటించబడింది. ఇతంతాకూడ క్రీస్తుపూర్వం ఐదువందల సంవత్సరాలనాడు జరిగింది,

మహోజ్వల భారతచరిత్ర బ్రహ్మాండమైన నిరంతర ఒడిదుడుకుల ఫలితంగా కనుపిస్తుంది. బుద్ధభగవాన్ బ్రతికున్న సమయంలో, ఆయనకు ముందు సహితం ఒక వైపున దేశంలోని కొన్ని ప్రాంతాలలో ప్రజాతంత్ర రాజ్యాలు అసంఖ్యాక ప్రజానీకానికి ప్రజాస్వామ్యతను ప్రసాదిస్తున్నా, దేశంలో మరోవైపున అధికార దురహంకార రాజ్యాలకు ప్రభుతత్వ రాజ్యాలకు సంబంధించిన విధానంకూడ వుండేది. ఈ అధికార దురహంకార రాజ్యాలలో ఈ నాడు మనం మనం అనుభవంలో చూస్తున్న కులతత్వ కుళ్ళు ఆనాడుకూడ వుండేది. రాజులు దైవాంశ సంభూతులైన హక్కుదారులని తమ సర్వాధికారత తమ జన్మహక్కని, పై కులాల పవిత్ర హక్కులనీ ప్రత్యేకంగా బ్రాహ్మణులు, క్షత్రియులు, రాజ్యాంగ

నిపుణత వ్యవహారాల్లో, రాజ్యపరిపాలనా వ్యవహారాల్లో తమ హక్కు భుక్తమైన పెత్తనాన్ని నిలబెట్టుకోవటం అనే ఈ మొదలైన అభివృద్ధి నిరోధక భావాలు, పరిపాలింపబడే ప్రజానీకం మీద తమ ప్రభావాన్ని వ్యాపింప చేసుకుని, తిష్టవేసుకుని కూర్చున్నందు వలన ఇకను నిర్భాగ్య ప్రజానీకమంతా సామాజిక తిరోగమన మార్గాలకు దాసోహమనక తప్పలేదు.



దాస్ ఆర్టు ప్రెస్, తెనాలి.